క్లుప్తంగా

432 మందికి కంటి పరీక్షలు



దాచేపల్లి: స్థానిక విజయ భాస్కర కల్యాణ మండపంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఆదివారం నిర్వహించారు. చల్లగుండ్ల చారిటబుల్ ట్రస్ట్, జిల్లా అంధత్వ నివారణ సంస్థ, శంకర కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో సీనియర్ వైద్యులు ఎస్.సత్యనారాయణరెడ్డి ప్రారంభించారు. వైద్యులు మహబూబ్, సుస్మిత కంటి సమస్యలతో బాధపడుతున్న 432 మందికి పరీక్షలు చేశారు. 210 మందికి కంటి శుక్లాల శస్త్ర చికిత్స చేయాలని నిర్ధారించారు. వీరిని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్సుల ద్వారా శంకర కంటి ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా డాక్టర్ చల్లగుండ్ల శ్రీనివాసరావును సన్మానించారు. ఈ శిబిరంలో డాక్టర్లు కనుమూరి విక్రాంత్, కర్నాటి వరలక్ష్మి, రావిపాటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

నులి పురుగుల నివారణ మాత్రల పంపిణీకి ఏర్పాట్లు

శావల్యాపురం: జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవంలో భాగంగా మంగళవారం 1నుంచి 19 సంవత్సరాల వారందరితో మాత్రలు మింగించడానికి ఏర్పాట్లు చేసినట్లు మండల ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి సయ్యద్ ఇబ్రహీం తెలిపారు. స్థానిక ఆరోగ్య కేంద్రంలో ఆదివారం ఆయన మాట్లాడారు. మండలంలో 6347 మందిని గుర్తించామని చెప్పారు. అయా పాఠశాలల్లోని ప్రధానోపాధ్యాయులకు, వైద్య ఆరోగ్య సిబ్బందికి మందు బిళ్లల బాక్సులు అందజేసినట్లు తెలిపారు.

దుకాణంలో అగ్ని ప్రమాదం



పిడుగురాళ్ల: విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా తినుబండారాల దుకాణం పూర్తిగా దగ్ధమైన ఘటన పిడుగురాళ్ల పట్టణంలోని గుంటూరు బస్టాండ్ సెంటర్‌లో ఆదివారం జరిగింది. పట్టణంలోని కజ్జం రాజేష్‌కు చెందిన బిస్కెట్స్ ఇతర స్నాక్స్ ఉన్న దుకాణం ఆదివారం తెరవలేదు. మధ్యాహ్నం షాపు నుంచి పొగలు, మంటలు రావడంతో స్థానికులు రాజేష్‌కు విషయం చెప్పారు. పిడుగురాళ్ల ఫైర్ సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో..వారు మంటలు అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నించారు. అప్పటికే దుకాణంలోని వస్తువులు పూర్తిగా కాలిపోయాయి. సుమారు రూ.5 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగి ఉంటుందని బాధితుడు వాపోయాడు. ఫైర్ సిబ్బంది శ్రీనివాస్‌రెడ్డి, శివప్రసాద్, ధర్మానాయక్ మంటలను అదుపు చేశారు.

'గురుకులం'లో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలి

విజయపురిసౌత్: స్థానిక బీఆర్ అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాలలో ప్రవేశానికి ఈ నెల 24 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ లక్ష్మీరాజ్యం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 5వ తరగతిలో 80, బైపీసీ-40, ఎంపీసీ-40 సీట్లు ఉన్నట్లు పేర్కొన్నారు. 5వ తరగతికి ఏప్రిల్ 23న ఉదయం 10 నుంచి 12గంటల వరకు, ఇంటర్మీడియట్‌కు మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 4.30గంటల వరకు ప్రవేశ పరీక్ష జరుగుతుందని తెలిపారు.

దరఖాస్తుల ఆహ్వానం

వినుకొండ(నూజెండ్ల): స్థానిక రైల్వేస్టేషన్ రోడ్డులోని అంబేడ్కర్ గురుకుల పాఠశాల (బాలికలు)లో 2023-24 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతి ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ బి.వెంకటమ్మ తెలిపారు. ఈ నెల 24 లోపు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఏప్రిల్ 23న ఉదయం 10గంటలకు తెలుగు, ఆంగ్ల మాధ్యమాల్లో ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామని పేర్కొన్నారు.

192 మందికి ఉచిత కంటి పరీక్షలు



నకరికల్లు: సేవా కార్యక్రమాల్లో దాతల పాత్ర అభినందనీయమని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డి అన్నారు. చల్లగుండ్ల గ్రామానికి చెందిన కొత్త లక్ష్మీనారాయణ, లక్ష్మీకాంతమ్మ జ్ఞాపకార్థం స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో శంకర్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఆదివారం నిర్వహించారు. 192 మందికి వైద్య పరీక్షలు చేసి, 97మందికి కంటి శుక్లా శస్త్ర చికిత్స అవసరమని గుర్తించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు మేడం ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, దుదేకుల బాషా, సర్పంచ్ పరసా అంజమ్మ, కొత్త సూర్యప్రకాశరావు, సంగుల మల్లికార్జున, కొత్త ప్రశాంత్, కోట శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

బలహీన వర్గాల అభ్యున్నతి వైఎస్సార్ సీపీ లక్ష్యం

- పల్నాడు జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి
- ఘనంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవాలు
- మాచర్ల పార్టీ శ్రేణులతో పీఆర్కే, పీవీఆర్ భారీ ర్యాలీ..
- పిడుగురాళ్ల పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి జెండా ఆవిష్కరణ
- వైఎస్సార్ విగ్రహాలకు నేతల ఘన నివాళి..
- కేక్ కట్ చేసి, సంబరాలు జరుపుకున్న పార్టీ శ్రేణులు



వైఎస్సార్ సీపీ ఆవిర్భావ వేడుకల్లో భారీ కేకు కట్ చేస్తున్న పీఆర్కే, పీవీఆర్

మాచర్ల: అంకితభావంతో అన్నీ వర్గాలకు ప్రయోజనం కల్పించిన దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి బాటలో.. రాష్ట్రంలోని బడుగు, బలహీన వర్గాలు అభివృద్ధికి పాటుపడుతున్న వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చరిత్రలో నిలిచిపోతారని పల్నాడు జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ కార్యాలయం నుంచి యువజన విభాగం జోనల్ ఇన్‌చార్జి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డితో కలిసి ఆయన ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ పీఆర్కే మాట్లాడారు. రాష్ట్రంలో ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఇంత చేసినా ప్రతిపక్షాలు ఎల్లో మీడియాను అడ్డంపెట్టుకొని దుష్ప్రచారం చేస్తున్నాయన్నారు. దీనిని తిప్పికొట్టేందుకు ప్రతి కార్యకర్త సిద్ధం కావాలన్నారు. 2024 మరలా వైఎస్సార్ సీపీని అధికారంలోకి తెచ్చుకోవాలని పిలుపునిచ్చారు. ర్యాలీలో.. మున్సిపల్ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి, ఏఎంసీ చైర్మన్ తాడి వెంకటేశ్వరరెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్‌లు తురక కిషోర్, బత్తుల ఏడుకొండలు, చత్తూసాహెబ్, అబ్దుల్ జలీల్, యాదవ్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కామనబోయిన కోటయ్య, లెదర్ పార్కు రాష్ట్ర డైరెక్టర్ బూదాల మరియమ్మ, బ్యూటీషన్ రాష్ట్ర డైరెక్టర్ ఉప్పలపాటి జాని, మున్సిపల్ వైస్ చైర్మన్ పోలూరి నరసింహారావు, ఏఎంసీ వైస్ చైర్మన్ కొత్తమాసు పాండురంగారావు, మాచర్ల ఎంపీపీ బూడిద శ్రీను, జెడ్పీటీసీ మల్లుస్వామి, పల్నాడు జిల్లా వ్యవసాయ సలహా కమిటీ మెంబర్ శేరెడ్డి గోపిరెడ్డి, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, ప్రజా ప్రతినిధులు, రంగా చెన్నయ్య, పోలా శ్రీను, చిల్లంచర్ల సత్యం, షేక్ కరిముల్లా, ట్రాక్టర్ కరిముల్లా, మస్తాన్, షేక్ సుభాని, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

రెంటచింతల: జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ శౌంరిరెడ్డి నల్ల నర్సిరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం వైఎస్సార్ కాంస్య విగ్రహం వద్ద ఘనంగా జరిగింది. పార్టీ శ్రేణులతో ఆయన కేక్‌ను కట్ చేశారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళుర్పించారు. పార్టీ జెండాను ఆవిష్కరించారు. అభిమానులకు, పార్టీ కార్యకర్తలకు పులిహోర పంపిణీ చేశారు. ఎంపీపీ దాసరి చౌడేశ్వరి, వైస్ ఎంపీపీ ఏరువ శౌరెడ్డి, డీసీఎంఎస్ డైరెక్టర్ మద్దిరాల కృష్ణారెడ్డి, మాజీ జెడ్పీటీసీ నవులూరి భాస్కర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పూజల రామయ్య, యూత్ అధ్యక్షుడు పశర్లపాడు బ్రహ్మారెడ్డి, ఉప సర్పంచ్ ఏరువ ప్రమీలా విజయభాస్కర్‌రెడ్డి, నాయకులు పోట్ల ముత్తయ్య, మోర్తల ఉమ, కట్టమూరి నాగేశ్వరరావు, ఉమ్మా రామాంజనేయరెడ్డి, ఏలూరి సత్యం, పమ్మి సీతారామిరెడ్డి, పులి ఓబుల్‌రెడ్డి, బి.తిరుపతిరావు, గుండా కిశోర్, డి.నారపరెడ్డి, చింతా శివారెడ్డి, గేటు సుబ్బారావు, పేర్ల లక్ష్మయ్య పాల్గొన్నారు.

కారెంపూడి: వైఎస్సార్ సీపీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కారెంపూడిలో వైభవంగా జరిగాయి. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. భారీ కేక్ కట్ చేశారు. ఎంపీపీ మేకల శారదాశ్రీనివాసరెడ్డి, జెడ్పీటీసీ షేక్ షఫీ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఆదినారాయణ కాలనీలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. సర్పంచ్ రమావతు ప్రమీలాబాయి తేజానాయక్, షేక్ అక్బర్, బొమ్మిన అల్లయ్య, చీతిరాల కోటేశ్వరరావు, కె.చంద్రశేఖర్, ఎ.ఏసోబు, కె.పిచ్చెయ్య, చిలుకూరి చంద్రశేఖరరెడ్డి, పి.రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. పేటసన్నెగండ్ల గ్రామ శివారు బేడబుడ్గ జంగాల కాలనీలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.

దుర్గి: వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా దుర్గి బస్టాండ్ ఆవరణలోని వైఎస్సార్ విగ్రహానికి నేతలు నివాళులర్పించారు. కేకు కట్ చేసి, పంపిణీ చేశారు. పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దుర్గి ఏఎంసీ చైర్మన్ వెలిదండి గోపాల్, ఎంపీపీ ఏచూరి సాయి శంకర్, మండల కన్వీనర్ ఉన్నం పెద్దబ్బాయ్, యూత్ వింగ్ కన్వీనర్ యకటీల బుచ్చిబాబు, కటకం చిన వెంకటయ్య, సర్పంచి తోటకూర నాగేశ్వరరావు, ఎంపీటీసీ పసుపులేటి వెంకటరామయ్య, సర్పంచ్ మద్దికర శ్రీనివాస్‌రెడ్డి, ఆదిరెడ్డి, ఎంపీటీసీ నక్కా ఆదినారాయణ, శెట్టిపల్లి కోటేశ్వరరావు, ప్రచార విభాగం కన్వీనర్ తోటకూర వెంకటేశ్వర్లు, దుర్గి ఎంపీటీసీ కటకం గోపాల్, సర్పంచ్ చాట్ల శాంత రమేష్, తోటమూర్తి ఎకటీల శ్రీను, చలవాది సత్యనారాయణ, కటకం రామారావు, కటకం గోపాల్, జక్క బాజి, కపిలవాయి శ్రీను, బండ్ల నారాయణ, కో-ఆప్షన్ మెంబర్ షేక్ జానీ, కపలవాయి వెంకటప్పయ్య, ఆలేటి ఎల్లయ్య, పెద్దిరాజు, కపలవాయి సూర్యనారాయణ పాల్గొన్నారు.

దాచేపల్లి: దాచేపల్లి వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మండల కన్వీనర్ కోటకృష్ణ ఆధ్వర్యంలో నేతలు కేట్ చేశారు. పట్టణ కన్వీనర్ షేక్ సుభానీ, నగర పంచాయతీ చైర్మన్ కొప్పుల సాంబయ్య, జెడ్పీటీసీ మూలగొండ్ల ప్రకాష్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు మందపాటి రమేష్‌రెడ్డి, బుర్రి విజయ్‌కుమార్‌రెడ్డి, వైస్ చైర్మన్లు షేక్ ఖాదర్‌బాషా, కొమెరబత్తిన విజయ్‌కుమార్, మాజీ కన్వీనర్ షేక్ జాకీర్‌హుస్సేన్, యార్డు డైరెక్టర్లు బుగ్గల జానీ, యర్రంశెట్టి సైదారావు, కో ఆప్షన్ సభ్యుడు వేల్పుల ధర్మదేవ్, నాయకులు గద్దల వేదమణి, ముశ్యం వెంకటేశ్వర్లు, కుందురు తిరుపతిరెడ్డి, షేక్ సైసావలి, ఉల్లేరు హనుమంతరావు, నడికుడి సూర్రెడ్డి, కొమ్ము బుజ్జి, బత్తుల వెంకయ్య, శ్రీరాములు, శివ పాల్గొన్నారు.

కారెంపూడి: మండలంలోని పేటసన్నెగండ్ల గ్రామంలో వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మండల పార్టీ అధ్యక్షుడు కొంగర సుబ్రహ్మణ్యం, సర్పంచ్ ఉన్నం సాహితీ ప్రియ, ఎంపీటీసీలు కొంగర ఇందిరాదేవి, గాడిపర్తి పూర్ణయ్య రమాదేవి పార్టీ ప్రతినిధులు వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నాయకులు ఉన్నం ఆది శేషగిరిరావు, మాచర్ల ఏడుకొండలు, మామిడిశేఖర్, నేలపాటి వీరయ్య, ముత్తయ్య, నాగెండ్ల నాగేశ్వరరావు, తోడేటి సుబ్బారావు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న జెడ్పీ వైస్ చైర్మన్ శౌంరిరెడ్డి నర్సిరెడ్డి



కారెంపూడిలో వైఎస్సార్ విగ్రహం వద్ద కేక్ కటింగ్...



వైఎస్సార్ విగ్రహానికి దుర్గి నేతల నివాళి



దాచేపల్లిలో ఆవిర్భావ వేడుకలు..



పేటసన్నెగండ్లలో వైఎస్సార్ విగ్రహానికి నివాళి

అన్ని వర్గాల అభివృద్ధే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ధ్యేయం



పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

పిడుగురాళ్ల: రాష్ట్రంలోని అన్ని వర్గాల అభివృద్ధి కోసమే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అహర్నిశలు కృషి చేస్తోందని గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి పాల్గొన్నారు. కార్యాలయ ప్రాంగణంలో పార్టీ జెండా ఆవిష్కరించారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, జ్యోతిరావు పూలే చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ శ్రేణుల మధ్య కేక్ కట్ చేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. 2019 ఎన్నికల్లో 151 అసెంబ్లీ సీట్లు సాధించి, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చరిత్ర సృష్టించారన్నారు. 2024 ఎన్నికల్లో అఖండ మెజార్టీతో వైఎస్సార్‌సీపీని ప్రజలు గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండల కన్వీనర్లు చింతా వెంకటరామారావు, చల్లా పిచ్చిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు, ఏఎంసీ చైర్మన్ కొమెర వెంకటేశ్వర్లు, మాజీ చైర్మన్ ఎండీ గఫార్, మాజీ జెడ్పీటీసీ వీరభద్రునిరామిరెడ్డి, ఎంపీపీ అల్లు పిచ్చిరెడ్డి, మండలాభివృద్ధి కమిటీ చైర్మన్ ముడేల వెంకటేశ్వరరెడ్డి, కౌన్సిలర్లు అజ్మీర శారద, అన్నెం పద్మావతి, కొత్త తులసీ సౌజన్య, కత్తెరపు వాసుదేవరెడ్డి, గర్నె నాగేశ్వరావు, కాంట్రగుంట శ్రీనివాసరావు, నాయకులు గొట్టిముక్కల పవన్‌రెడ్డి, ఎండీ లతీఫ్, ఉన్నం శ్రీనివాసరావు, మైనార్టీ అధ్యక్షుడు బచ్చేమేస్త్రీ, షేక్ జాని, కె.వెంకటరెడ్డి పాల్గొన్నారు.

ఆధ్యాత్మికత కలిగి ఉండాలి

గురజాల: యువత ఆధ్యాత్మిక భావాలు కలిగి ఉండాలని తహసీల్దార్ మీసాల దానియేలు అన్నారు. స్థానిక జీసస్ ప్రేయర్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో తెలుగు బాప్టిస్టు చర్చిలో బైబిల్ క్విజ్ పోటీల విజేతలకు బహుమతుల ప్రదానం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడారు. బైబిల్ క్విజ్ పోటీల్లో యువత అత్యధికంగా పాల్గొనడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్, తెలుగు బాప్టిస్టు చర్చి సంఘ కాపరి నవ జీవన్, 18వ వార్డు కౌన్సిలర్ చింతకాయల కల్యాణ్, చర్చి సెక్రటరీ కత్తి ఎనూక, సంఘ పెద్దలు, పాస్టర్ ప్రసాద్, మోహన్, శంకర్ తదితరులున్నారు.

నేడు స్పందన కార్యక్రమం

గురజాల: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తహసీల్దార్ మీసాల దానియేలు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సమస్యలుంటే అర్జీ రూపంలో సమర్పించాలని పేర్కొన్నారు.

బస్టాండ్ స్థలం లీజుకు టెండర్ల ఆహ్వానం

పిడుగురాళ్ల: దాచేపల్లి ఏపీఎస్ ఆర్టీసీ బస్టాండ్‌లోని 1.52 ఎకరాల స్థలాన్ని 15ఏళ్ల పాటు అద్దెకు ఇచ్చుటకు వ్యాపారుల నుంచి టెండర్లు ఆహ్వానిస్తున్నామని పిడుగురాళ్ల డిపో మేనేజర్ ముక్తేశ్వరరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మందస్తు సమావేశంలో నెల్లూరు రీజినల్ మేనేజర్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఈ నెల 14న జరుగుతుందన్నారు. టెండర్ ఫారం ఈ నెల 23న సాయంత్ర 5 గంటల లోపు డౌన్లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. 24న మధ్యాహ్నం 2 గంటలకు ఈడీ కార్యాలయం, జోనల్3 ఏపీఎస్ ఆర్టీసీ, నెల్లూరు నందు అందజేయాలన్నారు. టెండర్‌ను 24వ తేదీ సాయంత్రం 3 గంటలకు ఓపెన్ చేయటం జరుగుతుందని తెలిపారు. టెండర్ ఫారంను ఏపీఎస్ ఆర్టీసీ వెబ్‌సైట్‌లో ఉందన్నారు.

గిరిజన ఐక్యవేదిక నూతనకమిటీ ఎన్నిక



నాదెండ్ల: స్థానిక ఏకలవ్యనగర్ కాలనీలో ఆదివారం ప్రాథమిక పాఠశాల సమీపంలో ఏపీ గిరిజన సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. సంఘ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనునాయక్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షుడిగా మొగిలి సాంబయ్య, అధ్యక్షుడిగా కుంభా కోటేశ్వరరావు, ఉపాధ్యక్షుడిగా తోకల ఏడుకొండలు, ప్రధాన కార్యదర్శిగా మొగిలి వెంకట నారాయణ, సహాయ కార్యదర్శిగా కుంభా నారాయణ, కోశాధికారిగా మేడ సుబ్బారావుతో పాటూ ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా బాలకృష్ణ, పాలపర్తి శ్రీను, కె. కోటిలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పి. శ్రీనివాసరావు, జాతీయ సంక్షేమ నాయకులు కొండ్రముట్ల నాగేశ్వరరావు, మాదాసు పృథ్వీ పాల్గొన్నారు.

పారిశ్రామిక అభివృద్ధికి తోడ్పాటు అభినందనీయం



మిల్లును ప్రారంభిస్తున్న పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి

మాచర్ల: మాచర్లలో పారిశ్రామిక అభివృద్ధికి వ్యాపారులు కృషి చేయడం అభినందనీయమని వైఎస్సార్ సీపీ యువజన విభాగం జోనల్ ఇన్‌చార్జి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి అన్నారు. రాయవరం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన రైస్ మిల్లును ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి, వైస్ చైర్మన్ పోలూరి నరసింహారావు, కౌన్సిలర్ పోలా శ్రీను, ఏఎంసీ చైర్మన్ కొత్తమాసు పాండు రంగారావు, డైరెక్టర్లు ఆత్మకూరి నారాయణ, గోళ్ళ జనార్దన్, మిల్లు నిర్వాహకులు గుండా వెంకటేశ్వర్లు, గుండా శ్రీను, బొడ్డు యల్లారావు, తొండపు శ్రీను, ప్రసాద్, కంభంపాటి అమర్ తదితరులున్నారు.

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఏపీ మహిళా సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి దుర్గా భవాని

చిలకలూరిపేట టౌన్: శ్రామిక మహిళా పోరాటం స్ఫూర్తిగా తీసుకొని మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని ఏపీ మహిళా సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి పి. దుర్గాభవాని చెప్పారు. ఏపీ మహిళా సమాఖ్య చిలకలూపేట ఏరియా సమితి ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎందరో బలిదానాలతో సాధించుకున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి ప్రత్యేక స్థానం ఉందని చెప్పారు. ప్రస్తుతం సమాజంలో కుల,మత విద్వేషాల్ని రెచ్చగొడుతున్నారని, ఆయా శక్తుల పట్ల మహిళలు అప్రమత్తంగా వ్యవహరించాలని చెప్పారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కందిమళ్ల జయమ్మ, నరసరావుపేటకు చెందిన వైద్యురాలు డాక్టర్ సి. గౌతమి, సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి ఎ. మారుతీవరప్రసాద్, ఉమ్మడి గుంటూరు జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు నాగభైరు సుబ్బాయమ్మ, సమాఖ్య ఏరియా కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల, బి. లలిత కుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వర్ధమాన గాయని బెల్లంకొండ భారతిని సన్మానించారు.

ఆవుకు వైద్యం..

మాచవరం: ఈతకొచ్చిన ఆవుకు సంచార పశు వైద్య శాల సిబ్బంది ఆదివారం వైద్య సేవలు అందించారు. మండలంలోని పిన్నెల్లి గ్రామ రైతు రాంబాబుకు చెందిన ఆవు ప్రసవ వేదనకు గురికావడంతో పిడుగురాళ్ల పరిధిలోని పశు సంచార అంబులెన్స్ సిబ్బందికి సమాచారం అందించారు. సిబ్బంది సకాలంలో ఘటనా స్థలానికి చేరుకొని వైద్యసేవలు అందించారు. కడుపులో దూడ అడ్డం తిరగడంతో.. సురక్షితంగా బయటకు తీశారు. అనంతరం ఆవుకు వైద్యం అందించారు. తక్షణం స్పందించిన అంబులెన్స్ సిబ్బందిని గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గిరినాయక్, అసిస్టెంట్ సీహెచ్ నరసింహారావు, పైలట్ ఖాజా మసూద్ పాల్గొన్నారు.



జన సంద్రంగా జాతర



అమ్మవారిని దర్శించుకొంటున్న భక్తులు

దుర్గి: మహిమాన్విత నిదానంపాటి శ్రీలక్ష్మీ అమ్మవారి జాతర ఆదివారం వైభవంగా నిర్వహించారు. వివిధ జిల్లాల నుంచి తరలివచ్చిన భక్తులు వేకువఝాము నుంచే అమ్మవారి దర్శనానికి బారులు తీరారు. అమ్మవారికి పొంగళ్లు సమర్పించారు. ఆలయ అధికారులు పోలీసు శాఖ సిబ్బంది సమక్షంలో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు. మహిళలకు, చిన్నారులకు, వృద్ధులకు ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాట్లు చేసి, అమ్మవారి దర్శనం రాత్రి వరకు కొనసాగించారు. దుర్గి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కపలవాయి శ్రీనివాసరావు, రామారావు, వాసవి క్లబ్ అధ్యక్షుడు కాసుల ప్రసాద్ ఆధ్వర్యంలో అల్పాహారం భక్తులకు అందజేశారు. కారంపూడి మండలం ఇనపరాజుపల్లెకు చెందిన అద్దంకి మంత్రాలు కుటుంబ సభ్యులు అమ్మవారికి ఐదు క్వింటాల బియ్యాన్ని అందజేశారు. ఉదయం నుంచి మహా అన్నదాన కార్యక్రమం కొనసాగింది. ఆలయ కార్యనిర్వాహణాధికారి శ్రీగిరిరాజు నర్సింహబాబు, ప్రత్యేకాధికారి పి.సత్యనారాయణరెడ్డి ఏర్పాట్లను పర్యవేక్షించారు. మాచర్ల, పిడుగురాళ్లకు ప్రత్యేక బస్సులను ఆర్టీసీ అధికారులు నడిపారు. గురజాల డీఎస్పీ జయరాం ప్రసాద్ అమ్మవారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాంఘిక నాటకాలు, సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఓబులేశునిపల్లె నుంచి 14, అడిగొప్పల నుంచి 14, నరమాలపాడు నుంచి 4 కుంకుమ బండ్లు కోలాహలంగా తరలివచ్చాయి. పలు సేవా సంఘాలు భక్తులకు మజ్జిగ, పెరుగన్నం, పులిహోర పంపిణీ చేశాయి. సీఐ జయకుమార్, ఎస్ఐ సతీష్ పర్యవేక్షణలో పటిష్ఠమైన బందోబస్తు నిర్వహించారు.

చికిత్స పొందుతూ.. వ్యక్తి మృతి

చిలకలూరిపేట టౌన్: రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తి ఆదివారం తెల్లవారుజామున మృతి చెందాడు. రూరల్ పోలీసుల మేరకు.. బాపట్ల జిల్లా మార్టూరు మండలం బొబ్బేపల్లి గ్రామానికి చెందిన నూతలపాటి సుబ్బరామయ్య(65) వ్యవసాయ పనులు చేస్తుంటాడు. పురుగు మందుల కోసం ఈ నెల 7న ద్విచక్ర వాహనంపై చిలకలూరిపేటకు వచ్చాడు. తిరిగి వెళుతుండగా పసుమర్రు దాటిన తర్వాత కుక్క ఎదురు రావటంతో అదుపుతప్పి పడిపోయాడు. గుంటూరు జీజీహెచ్‌కు తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారుజామున మృతి చెందారు. కుమారుడు వేణుబాబు ఫిర్యాదు మేరకు రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

పేద దళిత రైతులకు డీకే పట్టాలు ఇవ్వాలి

నాదెండ్ల: తరతరాలుగా దళితులు సాగు చేసుకుంటున్న భూముల్ని అధికారులు 1బీ, అడంగులలో నమోదు చేసి డీకే పట్టాలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం పల్నాడు జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు కారసాల రోశయ్య, అనుమల లక్ష్మీశ్వరరెడ్డి డిమాండ్ చేశారు. మండలంలోని గొరిజవోలులో దళితులు సాగు చేసుకుంటున్న పంట పొలాల్ని ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలోని సర్వే నంబర్ 296లో సుమారు 160 ఎకరాల భూమి ఉండగా, అందులో 20 ఎకరాలు తాగునీటి చెరువు కోసం విడగొట్టారని తెలిపారు. కొంత వాగు, కరకట్టలకు పోను మిగిలిన భూమిని దళితులు గత 30 ఏళ్లుగా సాగు చేసుకుంటున్నారని వివరించారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో నాయకులు ఇందులో నీరు-చెట్టు పేరిట మట్టి తవ్వకాలు చేసి, భూమిని కాజేయాలని చూశారని ఆరోపించారు. అప్పట్లో కార్మిక సంఘాలు, పేదలు ఐక్యమై అడ్డుకున్నట్లు తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం స్పందించి పేద దళిత రైతులకు పట్టాలు మంజూరు చేయాలని కోరారు. అనంతరం అసైన్డ్ భూముల పరిరక్షణ, డీకే పట్టాల సాధనకు అధ్యక్ష , కార్యదర్శులుగా లక్కిపోగు పెద్దబ్బాయి, గొర్రెపాటి ప్రకాశరావులతో మరో తొమ్మిది మంది సభ్యులతో భూ పోరాట కమిటీని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో రావినూతల పుల్లయ్య, యర్రా మస్తానయ్య, కె. గాలేసు, దానేలు, జోజి, పెదమస్తానయ్య, వెంకయ్య, మస్తాన్‌రావు, ప్రభుదాసు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ విజయానికి కృషి



వినుకొండ(నూజెండ్ల): వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని కడప, తిరుపతి, నెల్లూరు రీజినల్ దివ్యాంగుల విభాగం కో-ఆర్డినేటర్ కొమ్మిరెడ్డి శివారెడ్డి తెలిపారు. వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా లాయర్స్ స్ట్రీట్‌లోని కార్యాలయంలో శివారెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు పదవి ఇచ్చిన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి, దివ్యాంగుల్ని ఏకతాటి పైకితెచ్చి 175 నియోజకవర్గాల్లో పార్టీ విజయానికి కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ చింతలచెర్వు వెంకిరెడ్డి, కొత్తా వీరాంజేయరెడ్డి, దాట్ల అంజిరెడ్డి, దివ్యాంగుల సంఘం నాయకులు హనుమాన్ నాయక్, భీమిశెట్టి శ్రీనివాసులు, నాగేషు, జాన్‌పాల్ పాల్గొన్నారు.